అర్హులందరికీ పథకాలు అందించాం

- ఐదేళ్లలో పైసా లంచం తీసుకోకుండా సంక్షేమ పాలన
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విజయానందపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం : రాష్ట్రంలో గత ఐదేళ్లు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవినీతి జరగకుండా పరిపాలన సాగించారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని విజయానందపురం, కొయ్యపేట, నేరెళ్లవలస, చిన్నాపురం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక పైసా లంచం తీసుకోకుండా అర్హతను ప్రామాణికంగా తీసుకుని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తమకు ఓటేయని వారికి కూడా పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చిన్నాపురంలో గతంలో తమకు ఓటు వేయనప్పటికీ 90 శాతం మందికి పథకాలు అందజేశామన్నారు. సమస్యల పరిష్కారం కోసం దూరంగా ఉన్న విశాఖపట్నం వెళ్లకుండా గ్రామంలోని సచివాలయాల ద్వారా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. నేరెళ్లవలస సచివాలయానికి సంక్షేమం, అభివృద్ధికి రూ.32 కోట్లు వెచ్చించామన్నారు. చిన్నాపురంలో ఏళ్ల తరబడి పట్టాలకు నోచుకోని వంద కుటుంబాలకు 72 ఎకరాల భూమికి రైతుల పేరున పట్టాలిచ్చామన్నారు. ఈ భూముల విలువ ఇప్పుడు ఎకరం రూ.కోటి పలుకుతుందన్నారు. టీడీపీ నాయకుల మాయ మాటల ఉచ్చులో పడొద్దన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు సారిక శంకరరావు, సుంకర బంగారప్పడు, కిలారి సూర్యనారాయణ, కొయ్య సత్యనారాయణ, రేవళ్ల సూరిబాబు, సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరావు, మరగడ అప్పారావు, బేవల గురునాయుడు పాల్గొన్నారు.



ప్రచారంలో కోలాటం కళాకారులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

రాష్ట్రానికి సీఎంగా జగన్ అవసరం

- ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా ఝాన్సీ గెలిస్తే మరింత అభివృద్ధి
- కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి
- వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

పద్మనాభం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పద్మనాభం జంక్షన్‌కు సమీపంలోని మామిడితోటలో భీమునిపట్నం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి కార్యకర్తలతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని పిల్లలు జగనన్న విద్యా దీవెనతో ఉన్నత చదువులు చదివారన్నారు. మహిళల కోసం డ్వాక్రా రుణమాఫీ, చేయూత వంటి పథకాలు అమలు చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తే అన్ని వర్గాల ప్రజలకు సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. కార్యకర్తలు అలసత్వం వహించొద్దన్నారు. అందరూ ఐక్యంగా పని చేసి ఓటర్లతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించి విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరిద్దరూ గెలిస్తే భీమునిపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపిస్తే ప్రజల సమస్యలను ఫోన్‌కాల్‌తో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే

అనంతరం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో బొత్స ఝాన్సీ లక్ష్మి ఎంపీగా వున్నప్పుడు బీహెచ్‌పీవీ సమస్యను అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైవేటుపరం కాకుండా కాపాడారని గుర్తు చేశారు. ఉన్నత విద్యావంతురాలు, స్థానికురాలు, బీసీ మహిళ అయిన బొత్స ఝాన్సీ లక్ష్మిని ఎంపీగా గెలిపిస్తే మన భీమిలి నియోజకవర్గ సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తారన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. విజయనగరం, విశాఖపట్నం కలిసిపోతాయన్నారు. దీని వల్ల డెంకాడ, పద్మనాభం మండలాల్లోని భూమిని ఎకరాల్లో కాకుండా గజాల్లో అమ్ముతారన్నారు. ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు నెల రోజులపాటు కష్టపడి పని చేయాలన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, భీమునిపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, నాయకులు సుంకర బంగారప్పడు, సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, బోని సన్యాసినాయుడు, మొకర అప్పలనాయుడు, జి.వి.కె.కె.వర్మ, చందక శ్రీను, చందక పైడినాయుడు, నల్లి సన్యాసప్పడు, తాలాడ పద్మనాభం, మామిడి శివ రామకృష్ణ, పిన్నింటి సూర్యనారాయణ, గాడు అప్పలరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యల్లపువానిపాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి ప్రచారం



యల్లపువానిపాలెంలో ఓటు అభ్యర్థిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

గోపాలపట్నం: భీమిలి నియోజకవర్గానికి చెందిన జీవీఎంసీ 89వ వార్డు యల్లపువానిపాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు చోట్ల మహిళలు హారతులతో, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. యల్లపువానిపాలెంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని, ఆయన నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత శిక్షణ తరగతులు

భీమునిపట్నం: పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థుల కోసం భీమిలి ప్రభుత్వ మహిళ పాలిటెక్నికల్ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.మురళీకృష్ణ శనివారం తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి 24 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్ కూడా అందజేస్తామని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులు, ప్రస్తుతం పరీక్షలు రాసిన వారు శిక్షణకు హాజరుకావాలనుకుంటే కళాశాలలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణ అందిస్తామని వెల్లడించారు.

47 మందికి కంటి వైద్య పరీక్షలు



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

తగరపువలస : ఆనందపురం మండలం ముచ్చర్లలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 47 మందికి పరీక్షలు జరిపారు. వీరిలో 27 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపికచేసి ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సిబ్బంది గంగాధర్, వై.పైడిరాజు, ప్రసాద్, దేవి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ

తగరపువలస: ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో శనివారం విడుదలైన డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక శ్రీబాసర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో టి.రాజేశ్వరి 9.9 పాయింట్లతో ప్రథమ స్థానంలో, కె.పుష్ప 9.73 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. 20 మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ పాయింట్లు సాధించారని శ్రీబాసర విద్యాసంస్థల చైర్మన్ పూడి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ చొప్పా సురేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఏవో కేశవ్, తదితరులు అభినందించారు.

ఎన్నికల ప్రచారం నేడు

తగరపువలస: ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదివారం ఉదయం 10 గంటలకు మండలంలోని దాకమర్రిలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను తెలిపారు. అనంతరం బోడమెట్టపాలెం, అమనాం పంచాయతీల్లో నిర్వహించే ప్రచారంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాటిచెట్లపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చిట్టివలస కార్మికవాడలో ప్రచారం చేస్తున్న జీవీఎంసీ 1వ వార్డు నాయకులు



యాత కుమ్మరిపాలెంలో ప్రచారం చేస్తున్న జీవీఎంసీ 2వ వార్డు నాయకులు

విస్తృతంగా పార్టీ శ్రేణుల ప్రచారం

తగరపువలస : వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. జీవీఎంసీ ఒకటో వార్డు చిట్టివలస కార్మికవాడలో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, నాయకులు సిమ్మల ప్రసన్న, దుంప సాయిరెడ్డి, చింతగుంట శివ, రొక్కం శ్రీను, కుంచా శివరామకృష్ణ, బవిరిశెట్టి శేఖర్, రాశోటి రాధ, గిడుతూరి వెంకటరావు, ఇల్లు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

- రెండో వార్డు యాత కుమ్మరిపాలెంలో ప్రచారంలో పార్టీ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బింగి హరికిరణ్‌రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి తెడ్లాపు అప్పలరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి, వార్డు కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, రమా సత్యనారాయణస్వామి ఆలయ చైర్మన్ నరగడ నాగిరెడ్డి, గుండాన మధునాయుడు, పిల్లి శ్రీను, శీరపు నరసింహారావు, మునకాల ఆదినారాయణరెడ్డి, డెక్కతి శ్రీనివాసరెడ్డి, చేట్ల అప్పలనూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ కాలనీలో కరపత్రం అందజేసి ఓటు అడుగుతున్న పోతిన హనుమంతురావు

పీఎం పాలెం : జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పీఎం పాలెం ఆర్‌హెచ్ కాలనీలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె రోశిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలు కాలనీ ప్రజలందరికీ అందించిన ఘనత ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు దక్కుతుందన్నారు. ఇదే విషయాన్ని కాలనీ ప్రజలు పలు సందర్భాల్లో బహిరంగంగా వ్యక్తపరిచారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు పోతిన యల్లాజీ, జామి శివకుమార్, పిట్టా రామకృష్ణ, మడక ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జీవీఎంసీ 8వ వార్డులో శనివారం జోరుగా సాగింది. తాటిచెట్లపాలెం ప్రాంతంలో నాయకులు గడప గడపకు వెళ్లి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ఉప్పులూరి గోపి, కన్వీనర్లు అల్లాడ ఉమామహేశ్వరరావు, దువ్వి వాసు, పవన్, నాయకులు మద్దాల వెంకటరమణ, అప్పారావు, చక్రపాణి, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : మధురవాడలో శనివారం సాయంత్రం 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతురావు, 7వ వార్డులో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. 7వ వార్డులో బాపూజీనగర్, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో నాయకులు వంకాయల మారుతీప్రసాద్, పిళ్లా సూరిబాబు, జగ్గుపిల్లి నరేష్, పసుపులేటి గోపి, బెల్లాపు పాపారావు, బంగారు ప్రకాశ్, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, జగ్గుపిల్లి సాయి, నాగమ్మ, అప్పన్న, ఎస్.జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

- సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని 5వ వార్డు పరిధి మధురవాడ జేఎన్ఎన్‌యూఆర్‌ఎం వైఎస్సార్ కాలనీ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. పోతిన సురేష్‌కుమార్, ఎస్.బండారు శివలక్ష్మి, వంకర అప్పా రావు, ఎస్.బా బ్జీ, కొండమ్మ, రాధ, అప్పలరాజు, ఎల్లారెడ్డి, రమేష్, అప్పారావు, చందు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



బాపూజీనగర్‌లో ప్రచారంలో పోతిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఘనంగా ఈస్టర్ వేడుకలు



వేములవలస కూడలిలో ర్యాలీలో క్రిస్టియన్లు

తగరపువలస : ఆనందపురం పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేములవలస కూడలిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలానికి చెందిన క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు ప్లకార్డులు, జెండాలతో శాంతి ర్యాలీ జరిపారు. రాష్ట్ర, దేశ ప్రజలు శాంతితో, ఐక్యంగా, ఆయురారోగ్యాలతో గడపాలని ప్రార్థనలు చేశారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరాధన టీవీ పిలుపు మేరకు ర్యాలీలో క్రైస్తవ నాయకుడు రెవరెండ్ గరికిముక్కుల పాల్ విక్టర్ సందేశం ఇస్తూ క్రీస్తు మానవుల పాపపరిహారంగా శిలువ యాగం అయ్యారన్నారు. మూడో రోజున క్రైస్తవులంతా ఈస్టర్‌గా జరుపుకుంటారన్నారు. 300 మంది క్రైస్తవులు పాల్గొన్న ర్యాలీలో కన్వీనర్ ఎస్.వి.పి.డి. ప్రభాకర్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుదాస్, కార్యదర్శి ఆనందరావు, హనోకు, శాంతిరాజు, బొత్స డేవిడ్, గౌరవ అధ్యక్షుడు ముదపాక అబ్రహం, సలహాదారులు జంగం జోషి, కాదా పద్మకుమార్, ప్రశాంత్ కుమార్, జాన్ మోజెస్, పీటర్, డేవిడ్ రాజు, ప్రసాదరాజు, దున్న అబ్రహం, శ్యాంబాబు, మినీ గ్లోరీ, గ్లోరీ పుష్ప, కారా, తదితరులు పాల్గొన్నారు.

భీమిలి ప్రజలకు అండగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి

తగరపువలస : భీమిలి ప్రజలు కరోనా వంటి కష్టకాలంలో ఇబ్బంది పడుతున్నప్పుడు ప్రతి ఒక్కరికీ భరోసా ఇచ్చిన నాయకుడు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అని వైఎస్సార్‌సీపీ 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి అన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొండా నరసింహమూర్తి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ కాలంలో ప్రతి ఒక్కరూ ఇంటికే పరిమితమైన సమయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆక్సిజన్, నిత్యావసర సరకులు అందించి ఆదుకున్నారన్నారు. 2016లో హుద్‌హుద్‌కు భీమిలి ప్రజలు అల్లాడిపోతే ఇంట్లో ముసుగుతన్ని పడుకున్న గంటా శ్రీనివాసరావు ఇప్పుడు ఎన్నికల సందర్భంగా డబ్బులు పట్టుకుని దిగిన పెత్తందారు అన్నారు. గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ అయిదేళ్లలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసి చూపించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని 127 సచివాలయాల పరిధిలో 1.50 లక్షల గడపలకు తిరిగి రూ.2 వేల కోట్ల సంక్షేమ పథకాలు, రూ.2,500 కోట్ల అభివృద్ధి చేశారన్నారు.

భీమిలిలో జరిగిన అభివృద్ధే ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని విజయబాటలో నడిపిస్తాయన్నారు. జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు గతంలో భీమిలిలో, ఇటీవల విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అతని చరిత్ర మొత్తం అవినీతిమయమన్నారు. నియోజకవర్గాలు మారిస్తే ఓట్లు పడతాయనుకోవడం అవివేకమన్నారు. సమావేశంలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి, నాయకులు జగన్నాథ ఎల్లాజీ, నమ్మి మాధవ, పీతల వెంకట అప్పారావు, వంశీరెడ్డి, చిల్ల ప్రమీల, చేట్ల ఢిల్లీశ్వరి, ఊడికల శ్రీరామమూర్తి, చేట్ల నరసింగ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే నుంచి రూ.2.58 కోట్ల పన్ను వసూలు



పన్ను వసూలు రసీదుని జోన్-5 కమిషనర్ కృష్ణకు అందిస్తున్న బాబూరావు, రాజ్యలక్ష్మి

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5కు రైల్వే నుంచి రూ.2.58 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్లు(రెవెన్యూ) బాబూరావు, రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం రైల్వే నుంచి ఆస్తి పన్ను వసూలు చేసి జ్ఞానాపురంలోని కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణకు అందజేశారు.

దేశ పురోభివృద్ధిలో మేనేజ్‌మెంట్ స్టడీస్ కీలకం

కొమ్మాది : దేశ పురోభివృద్ధిలో మేనేజ్‌మెంట్ స్టడీస్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఫార్మా స్యూటికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. గిరీష్ దీక్షిత్ అన్నారు. బీచ్‌రోడ్డు రుషికొండ గాయత్రి విద్యా పరిషత్‌లో శనివారం ఆస్త్రా – 2024 పేరుతో జరిగిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ స్టూడెంట్స్ మీట్‌లో ఆయన ప్రసంగించారు. లక్ష్య సాధనకు ప్రతి విద్యార్థి మానసికంగా బలంగా వుండాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ సుంకర రజని పాల్గొన్నారు.

యువకుడిని కాపాడిన లైఫ్‌గార్డ్స్



కాపాడిన యువకుడితో లైఫ్‌గార్డ్స్

కొమ్మాది: పర్యాటక ప్రాంతం రుషికొండ బీచ్‌లో కొట్టుకుపోతున్న ఓ యువకుడిని లైఫ్‌గార్డ్స్ కాపాడారు. హైదరాబాద్‌కు చెందిన 11 మంది యువకులు శనివారం సాయంత్రం సరదాగా గడిపేందుకు రుషికొండ బీచ్‌కు చేరుకున్నారు. కాసేపు స్నేహితులందరూ అక్కడ ఎంజాయ్ చేసి స్నానం చేసేందుకు సముద్రంలోకి దిగారు. ఈ క్రమంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఖయ్యూమ్ అనే యువకుడు కొట్టుకుని పోతుండగా.. అక్కడ విధులు నిర్వహిస్తున్న లైఫ్‌గార్డ్స్ సూరాడ నూకరాజు, చిన్నప్పన్న ఎం.అమ్మోరు, చందు, సతీష్, డి.కార్తీక్, రాజు గమనించి సురక్షితంగా తీరానికి తీసుకొచ్చారు. వీరికి మెరైన్ పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.